క్లుప్తంగా

రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్, కలెక్టర్



పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ, తదితరులు

వేములవాడ: వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ మహేశ్ బీగితే, ఆలయ ఈవో రాధాబాయి ఆదివారం దర్శించుకున్నారు. ఆదివారం రోడ్ల విస్తరణ కార్యక్రమానికి శంకుస్థాపన చేసిన అ నంతరం రాజన్నను దర్శించుకున్నారు. ఆలయ ఈవో రాధాబాయి, అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి దర్శనాంతరం వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం అందించారు.

తెలుగుతేజం అవార్డుకు ఎంపిక



శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లతిమ్మాపూర్ పరిధి బాకూర్‌పల్లికి చెందిన యువ కవి కట్ల శ్రీనివాస్ తెలుగుతేజం అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఏటా అందించే ఈ పురస్కారం తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న ప్రతిభావంతులకు ప్రదానం చేస్తారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈనెల 31 ప్రదానం చేయనున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ తెలిపారు.

బోయినపల్లి ఎస్సైగా రమాకాంత్



బోయినపల్లి: బోయినపల్లి పోలీస్‌స్టేషన్ నూ తన ఎస్సైగా రమాకాంత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై రాజకుమార్ డీసీఆర్బీకి బదిలీ అయ్యారు. రమాకాంత్ ఇంతకుముందు జిల్లాలోని గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట ఎస్సైగా పనిచేశారు.

ఉచిత వైద్యశిబిరం

ఇల్లంతకుంట: రేపాక ఆదర్శ రైతుసంఘం ఆవరణలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వృద్ధులకు చేతికర్రలు అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ, రేపాక రైతు సంఘం సంయుక్తంగా గ్రామానికి బాడీ ఫ్రీజర్‌ను అందించారు. వైద్యుడు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'అన్నపూర్ణ'కు ఎత్తిపోతలు



ఇల్లంతకుంట: మండలంలోని మధ్యమానేరు ప్రాజెక్టు నుంచి అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 9,600 క్యూసెక్కుల నీరు చేరుతుంది. అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టుకు 9,900 క్యూసెక్కుల నీరు వెళ్తోంది. అన్నపూర్ణ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా 1.48 టీఎంసీలు నీరు ఉంది.

వినాయక విగ్రహాల తరలింపు



సిరిసిల్లఅర్బన్: వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమలను ఒకరోజు ముందు లేదా అదే రోజు విగ్రహాలను నిర్వాహకులు మండపాల్లో నెలకొల్పుతారు. పదకొండు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. కానీ ఈసారి యువత వారం రోజుల ముందు నుంచే వినాయకులను మండపాలకు తరలిస్తున్నారు. ఆర్మూర్, కోరుట్ల, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా పెర్కిట్ తదితర ప్రాంతాల నుంచి వారంరోజుల ముందే వినాయకులను సిరిసిల్లకు తరలించి భారీ ఊరేగింపుగా మండపాల వద్దకు తీసుకెళ్లి ప్రతిష్ఠిస్తున్నారు. ఒక్కో వినాయకుడికి రూ.50 వేల నుంచి 1.50 వరకు విగ్రహానికే ఖర్చు పెడుతున్నారు.

టోకెన్లు ఇచ్చి.. యూరియా పంపిణీ మరిచారు

ఇల్లంతకుంట: క్యూలో నిలబడ్డ రైతులకు టోకెన్లు ఇచ్చినా యూరియా పంపిణీ చేయలేదని పెద్ద లింగాపూర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లంతకుంట ప్యాక్స్ పరిధిలోని పెద్దలింగాపూర్ సొసైటీ గోదాంలో ఈనెల 13న యూరియా బస్తాలు రైతులకు పంపిణీ చేశారు. క్యూలైన్‌లో ఉన్నా యూరియా లభించకపోవడంతో మిగిలిన 398 మంది రైతులకు టోకెన్ ఇచ్చినట్లు సొసైటీ గోదాం ఇన్‌చార్జి రవీందర్ రెడ్డి తెలిపారు. 12 రోజులైనా యూరియా అందడం లేదని టోకెన్లు తీసుకున్న రైతులు ఆవేదన వ్యకం చేస్తున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఎల్లారెడ్డిపేట: పర్యావరణ పరిరక్షణను విద్యార్థులు బాధ్యతగా భావించాలని మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు అన్నారు. హరిదాస్‌నగర్‌లో ఆదివారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

కాలువ పనులు పూర్తయ్యేనా?

- ఆందోళన చెందుతున్న మండల రైతులు
- అసంపూర్తిగా ఎల్‌ఎం 6 కెనాల్ పనులు
- పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి



ఇల్లంతకుంట మండలం బోటుమీది పల్లె వద్ద ఎల్‌ఎం 6 కెనాల్ కాలువ

ఇల్లంతకుంట: సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుంచి ఎల్‌ఎం 6 (లెఫ్ట్ మైనర్) కెనాల్ ఇల్లంతకుంట మండలంలోని బోటుమీదిపల్లె, దాచారం, పెద్దలింగాపూర్, చిక్కుడువానిపల్లి, రామాజీపేట గ్రామాల మీదుగా బాలుమానిపల్లె, లక్ష్మీపురం గుండా వెళ్లి మానేరువాగులో కలుస్తుంది. ఈ కాలువ పనులు దాదాపు పూర్తయినా, బోటుమీదిపల్లె శివారు నుంచి చిన్నలింగాపూర్ వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల కాలువ, కల్వర్టుల పనులు మిగిలి ఉన్నాయి. అసంపూర్తి పనులు పూర్తిచేయాలని పెద్దలింగాపురం, రామాజీపేట, చిక్కుడువానిపల్లి, బాలుమానిపల్లి, తదితర గ్రామాల రైతులు ఆరునెలల క్రితం దీక్షలు చేపట్టారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు డీఈ సీతారాం, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఏ ఫరూక్, ఇతర అధికారులు దీక్షను విరమింపజేశారు. నిధులు మంజూరు అవుతాయని, పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. కాలువ మిగులు పనుల నిధుల కోసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అసెంబ్లీలో సంబంధిత మంత్రికి రూ.3కోట్ల 50 లక్షల పనుల ఎస్టిమేట్‌పత్రం అందించారు. కానీ ఆరునెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. కాలువపనులు పూర్తయితే చెరువులు, కుంటలు నిండి భూగర్భజలాలు పెరుగుతాయని కాలువ ప్రభావిత రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం కాలువ పనులపై దృష్టి సారించి వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

కాలువ పనులు ప్రారంభించాలి



కాలువ మిగుల పనులకోసం దీక్ష చేపడితే నిధులు మంజూరయ్యాయని పనులు చేపడతామని తెలిపారు. ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. కాలువ పనులు చేయకుంటే పంటలు మళ్లీ ఎండిపోయే పరిస్థితి. అధికారులు చొరవ చూపి పనులు ప్రారంభమయ్యేలా చూడాలి.

– గాదె మధుసూదన్, పెద్దలింగాపూర్

పంటలు చేతికొస్తాయో లేదో



మూడు నెలల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపినా ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదు. వేసిన పంటలు చేతికొస్తాయో లేదో. ఈనెల చివరి వరకు పనులు ప్రారంభంకాకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో కార్యాచరణ ప్రకటిస్తాం.

– అమ్ముల అశోక్, పెద్ద లింగాపురం

అధికారులకు నివేదిస్తా



రంగనాయక సాగర్ నుంచి ప్రారంభమైన ఎల్‌ఎం 6 కెనాల్ పనులు పూర్తయ్యేలా అధికారులకు నివేదించాం. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తా. రైతులు ఆందోళన చెందొద్దు.

– ఎంఏ ఫారూఖ్, ఇల్లంతకుంట తహసీల్దార్

పద్మశాలీలకు పథకాలు అందించాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

బోయినపల్లి: ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాల్లో పద్మశాలీలకు ప్రాధాన్యం కల్పించాలని మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు జక్కని లక్ష్మీనారాయణ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో మండల పద్మశాలీ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు ఆదరణ తగ్గిందని.. రెడిమేడ్ ఉత్పత్తులను ప్రజలు ఆదరిస్తున్న నేపథ్యంలో పద్మశాలీ సామాజిక వర్గం కార్మికులకు ప్రభుత్వం అన్నిరకాల సహకరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిల్ల సత్యం, శ్రీపతి శ్రీనివాస్, పచ్చునూరి స్వప్న, మామిడాల లావణ్య, బూర నీరజ, మ్యాన కరుణాకర్, పచ్చునూరి సుధాకర్, ధ్యావనపల్లి శ్రీహరి, వేముల అశోక్, వేముల సత్యం తదితరులు ఉన్నారు.

జనహిత పాదయాత్రకు తరలిన నాయకులు



బోయినపల్లి: మల్లాపూర్ నుంచి తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్రకు మండలం నుంచి ఆదివారం నాయకులు తరలివెళ్లారు. బోయినపల్లి మండలంలో నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్స య్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, చెన్ని బాబు, రాములు, దేవానందం, శ్రీనివాస్ తదితరులున్నారు.

బోయినపల్లి: గంగాధర మండలంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టే జనహిత పాదయాత్రకు మండలంలోని పలుగ్రామాల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. మాన్వాడ, కొత్తపేట, రేగులపల్లి, మల్లాపూర్ నుంచి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వరాల నర్సింగం ఆధ్వర్యంలో 200 మందిని తరలించినట్లు నాయకులు ఐల శివరాం తెలిపారు.



ఇంటి పైకప్పు... అదిరేట్టు



ముస్తాబాద్: పెంకుటిళ్లకు కొత్త సొబగులు అల్లుతున్నారు. కోతులు గూన పెంకులను చిందరవందర చేస్తున్నాయి. కోతుల బెడదనుంచి ఇళ్లను రక్షించుకునేందుకు రేకులతో అందంగా పైకప్పులు వేసుకోవడం ఇప్పుడు పల్లెల్లో పరిపాటిగా మారింది. అయితే పెంకుటిళ్లను ఏడాదికోసారి సదిరిపిచ్చేవారు. ఒకవేళ వర్షానికి ఇళ్లు ఉర్వకుండా సదిరించినా కోతులు గూన పెంకలను పగలకొడుతున్నాయి. ఇంటిని సదిరిచ్చేదుకు రూ.30 వేల నుంచి 50వేల వరకు యజమానులకు ఖర్చవుతోంది. కోతుల బెడద, వర్షపు నీరు రాకుండా ఇనుపరేకుల పైకప్పు అందరినీ ఆకట్టుకుంటోంది. వాసాలు, దూలాలు, మొగురాల నుంచే ఇనుప పైపులు వేసి, పైకప్పు రేకులకు వెల్డింగ్ చేస్తున్నారు. దీంతో ఎంత గాలి వీచినా రేకులకు ఢోకా ఉండదు. ఇరవై నుంచి 25ఏళ్ల వరకు రేకుల పైకప్పులు ఉంటాయని నిర్మాణదారులు చెబుతున్నారు. ఒక ఇంటికి పైకప్పును రెండు రోజుల్లో బిగిస్తున్నారు. రూ.40వేల నుంచి లక్ష వరకు ఖర్చవుతోంది.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2008–2009వ బ్యాచ్ పదో తరగతికి చెందిన దాదాపు 75 మంది విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గడిపిన క్షణాలు, అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తమ గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు ప్రశాంత్, కార్తీక్, నదీమ్, హరిత, తేజ, రజినీ, సాయి, భవాని తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



చేపూరి జమునను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం మహిళలు

సిరిసిల్ల: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బుస్స దశరథం పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీసీతారామాలయ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా చేపూరి జమున ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో దశరథం మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక సేవలో ఆర్యవైశ్య మహిళలు ముందుండాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా యెల్లెంకి లక్ష్మి, కోశాధికారిగా పోకల లహరి ప్రమాణస్వీకారం చేశారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు కటుకం సత్తయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చేపూరి శ్రీలత, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చేపూరి బుచ్చయ్య, పోకల వేణుగోపాల్, యెల్లెంకి శ్రీనివాస్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి




రుద్రంగి: వేములవాడ నియోజకవర్గంలో సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ దార్ల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఆదివారం రుద్రంగి గ్రామ పంచాయతీ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. వికలాంగులు, వయో వృద్ధులు, వితంతువులు, గీత, చేనేత, బీడీ కార్మికుల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అవునూరి ప్రభాకర్, గుండా థామస్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి, వీహెచ్‌పీఎస్ మండల నాయకులు బోయిని నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిసరాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమాకాంత్ ఆదివారం తెలిపారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గోలి రాజు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా శనివారం రాత్రి ఇసుక తరలిస్తున్నాడు. ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్ రాజుతో పాటు, యజమాని మల్లేశంపై కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాడ్‌కు తరలించామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసకుంటామన్నారు.

గుంతలమయంగా రోడ్డు



చందుర్తి : మండలంలోని మర్రిగడ్డ శివారు ఎల్లమ్మ ఆలయ సమీపంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డుపై భారీ గుంతలుపడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్లక్రితం ప్యాచ్‌వర్కర్‌లో భాగంగా చెదిరిన తారును తొలగించి, తారురోడ్డు వేశారు. వేసి రెండేళ్లు గడవకముందే మళ్లీ గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.



గంభీరావుపేట: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో మార్కండేయ ఆలయం వెనుక వీధిలోని బోరు మోటారు చెడిపోయి పది రోజులవుతోంది. దీంతో కాలనీవాసులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : వినిల్‌రెడ్డి
పంచాయతీ ఈవో, సెల్ : 9553998124

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

పద్మశాలీలకు అండగా ప్రభుత్వం

- కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి



మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్లటౌన్: వస్త్ర పరిశ్రమ వర్గాలను ఇబ్బందులు పెట్టిన సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల పద్మశాలీలను కేటీఆర్ ఇబ్బంది పెట్టారన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేటీఆర్‌కు పద్మశాలీలపై ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల పద్మశాలీలకు అండగా ఉంటుందన్నారు. నాణ్యతలేని బతుకమ్మ చీరల స్థానంలో ఇందిరా మహిళ శక్తి ద్వారా నాణ్యమైన చీరల ఆర్డర్లను అందించినట్లు తెలిపారు. యారన్ డిపో ఏర్పాటు చేసి సబ్సిడీపై నూలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ సిరిసిల్ల పరిశ్రమ, నేత కార్మికులకు అందిస్తున్న చేయూతను చూసి ఓర్వలేకనే కేటీఆర్ పద్మశాలీలపై కపట ప్రేమను చూపిస్తూ ఉత్తరాలు రాస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకోవడం కోసం కేటీఆర్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. పద్మశాలీ వ్యాపారవేత్తలను రాజకీయం చేయొద్దంటూ కేటీఆర్ మందలించడం హాస్యాస్పదమన్నారు. వైఎస్సార్ హయాంలో సిరిసిల్ల నేతన్నలకు 50% సబ్సిడీతో విద్యుత్ అందించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు, గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, గోనె ఎల్లప్ప, రాగుల జగన్, నరసయ్య, వైద్య శివప్రసాద్, గోనె ఎల్లప్ప, రాగుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న దుమాల శ్రీకాంత్

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని అన్ని వార్డుల్లో పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 21వ వార్డు గణేశ్‌నగర్‌లో గాలి లలిత శ్రీనివాస్, సిద్ది దేవరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ రెండేళ్లలో సిరిసిల్లలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు తెలపాలన్నారు. పట్టణంలో ఏ వార్డుకు వెళ్లినా అంతర్గత రోడ్లు అ. ధ్వానంగా ఉన్నాయన్నారు. ప్రజాసమస్యలపై బీజేపీ పోరాడుతుందన్నారు. బీజేపీ నాయకులు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఏటీసీని సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఐటీఐ ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్)ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ ఉపాధ్యాయులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి అర్హతతో ఏటీసీలో నూతన టెక్నాలజీ కోర్సులు ఏడాది, రెండేళ్ల కాలపరిమితితో చేస్తే వందశాతం ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28 లోపు ప్రభుత్వ ఐటీఐ మండెపల్లిలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జన్నారం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రాములు, మాజీ జెడ్పీటీసీ అంతయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది లేక ఇబ్బంది

- మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది కొరత
- నెలల తరబడి ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు
- సిబ్బందిపై అదనపు పనిభారం



చందుర్తి మండల పరిషత్ కార్యాలయం

చందుర్తి: మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు నెలలుగా సిబ్బంది కొరత ఉంది. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో సేవలందించేందుకు ఉన్న సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా పెన్షన్లు, గృహ విద్యుత్ బిల్లులు, గ్యాస్, ఇంది రమ్మ ఇల్లు తదితర అంశాల సమాచారం కోసం వ చ్చే ప్రజలసంఖ్య పెరిగింది. కార్యాలయంలో ఉన్న టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ ఎవరూ సెలవులో ఉ న్నా కార్యాలయంలో ఖాళీకుర్చీలే దర్శనమిస్తున్నాయి.

'స్థానిక'ఎన్నికలు వస్తే ఇబ్బంది

చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పోస్టు రెండేళ్లకు పైగా ఖాళీ ఉండగా, నెలరోజుల క్రితమే ఎంపీడీవోను నియమించారు. కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేందర్ ఏప్రిల్‌లో బదిలీపై వెళ్లగా, సీనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్‌పై వేములవాడ మండల పరిషత్ కార్యాలయానికి నాలుగు నెలల క్రితం వెళ్లారు. ఎంపీడీవో కేటాయించిన రెండు కీలకపోస్టులు ఖాళీలు ఉండడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల వస్తే మాత్రం సిబ్బందికి అదనపు పని భారం పెరగనుంది. పలు గ్రామాలకు వచ్చే ప్రజలకు సేవలు సమర్థవంతంగా సేవలు అందనున్నాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.